


అనగనగా ఒక రాధమ్మ.
అంతకుముందొక గోపాలం.

*　　*　　*

గోపాలరావు పుట్టినతరువాత వచ్చిన పద్దెనిమిదవ దీపావళినాడు - అతగాడు వీధి వెంట పోతూఉండగా సరోజిని అనే ఓపిల్ల అతనిహృదయంలో ఒక చిన్నదీపం వెలిగించింది.

'భలేఉందీపిల్ల' అనుకున్నాడు. దరిమిలాను ఆసంగతి మెల్లిగా వాళ్లమ్మకిచెప్పాడు. అమ్మ అమర్నాడు నాన్నతో నవ్వుతూ చెప్పింది - కొడుకు ప్రయోజకుడు అవుతున్నాడని.

"ఏడిశాడు. వెధవ్వేషాలు వెయ్యొద్దని చెప్పు. డొక్క చీరేస్తా." అన్నాడు ఆయన.

ఈ ముక్క పక్కగదిలోంచి విన్న గోపాలరావు తలుపుచాటుకి వెళ్లి వాళ్ల నాన్నమీద బోలెడు కోప్పడిపోయాడు.

ఇది ఇలా ఉండగా గోపాలం బామ్మకీ పొరుగింటి సుబ్బలక్ష్మి అనేపిల్ల బామ్మకీ ఓరోజు మాటా మాటా వచ్చింది. మునిమనవడిని ముందు ఎవరెత్తుకుంటారనే మాట మీద పోటీపడ్డారు. పోటీ పందెంవరకూ వెళ్లింది. ఓడినవాళ్లు రెండోవాళ్లకి ఓ లక్ష వత్తుల నోముఫలం ధారపోసి, పైగా కాశీయాత్రకి తీసుకెళ్ళి మళ్ళీ తీసుకురావాలి. గోపాలం బామ్మ మర్నాటినుండీ గోపాలం పెళ్ళికోసం ఇంట్లో పోరు మొదలెట్టింది. ఈ పోరు పడలేక 'అలాగే. సంబంధాలు చూస్తాలే' అన్నాడు గోపాలం తండ్రి భీమశంకరంగారు.

## ముళ్లపూడి వెంకట రమణ

ఈ ముక్క అనోటా ఆనోటా ఊరంతా పాకింది. గోపాలం బామ్మకి ఆస్తి బొత్తిగా ఎక్కువైనందువల్ల, ఊళ్లోని ఉప ధనికులు గోపాలం హృదయంలో హరికేన్ దీపాలూ, పెట్రొమాక్సు లైట్లూ వెలిగించెయ్యబోయారు. వాళ్ల వాళ్ల కూతుళ్ళు ఎంత బావున్నా గోపాలం చలించలేదు. తన తాలూకు హృదయకవాటానికి గడియపెట్టి బిడాయించుకుని, ససేమిరా ఇంకో కన్య ఇందులో దీపం వెలిగింపవల్లకాదన్నాడు.

పంధొమ్మిదవ దీపావళి నాటికి గోపాలరావు హృదయం 'టు లెట్'—ఆ సరోజిని అనే పిల్ల ఎవడో దొరట్లోపే మనిషిని పెళ్ళాడేసి గోపాలం హృదయంలో దీపం కాస్తా తీసుకు చక్కాపోయింది అత్తారింటికి. 'ఏడిసిందిలే' అనుకున్నాడు గోపాలం కొద్దిగా ఏడుస్తూ. అంచేత 19వ దీపావళినాడు వసుంధర అనే ఇంకో పిల్ల దీపం వెలిగించింది.

గోపాలం నల్లగా ఉన్నందువల్ల లోకల్ జూలియట్‌లు ఎవరూ అతనివంక చూసేవారు కారు. వసుంధరకూడా అంతపనీ చేసి చీదరించుకుంటుందేమో నని గోపాలం ఎన్నడూ ఆపిల్లకి దగ్గరగా వెళ్లేవాడు కాదు. చాలాదూరంనుండిచూసి తృప్తిపడి ఆ తాయిలంగురించి ఇంట్లోకూచుని ఆలోచించుకునేవాడు. అప్పుడప్పుడు చిన్న చిన్న పాటలు రాయడం చిట్టిచిట్టి బొమ్మలు వెయ్యడం ఇత్యాది ప్రేమకొండ సాగించేవాడు.

*　　*　　*

ఇరవైఒకటవదీపావళి నాటికి గోపాలరావు చెన్నపట్టంలో ఒకవీధమ్మట నడుస్తున్నాడు. అతనిప్రక్కన ఇంకో మీసాలరావు నడు

స్తున్నాడు. పండుగనాటికి ఇంటినించి డబ్బురానందువల్ల గోపాలరావూ మీసాలరావూ వేటకి బయలుదేరారు.

మీసాలరావు ఘాటుగా ఆలోచిస్తున్నాడు - మీసాలు దువ్వుకుంటూ. వాటిని ఓదార్చుతున్నాడు - 'మీ కోసమే గా ఇప్పుడు తిరుగుతున్నది సాయంకాలానికి ఎలాగేనా సంపెంగనూనె రాస్తాను' అంటూ.

ఎందుకంటే - మీసాలరావుకి ఉద్యోగం లేదు. ఉద్యోగం ఎక్కడా చూపుమేరలో కంటికి ఆనటం లేదు. ఐనా అతనికి ఈ ఐహికవిషయాలగురించి అట్టే ఆలోచించగల స్తోమతు లేదు. సినిమా ఎలా చూడడం, సిగరెట్లెలా తేవడం, అనేవి మినహా మిగతావి అతను ఆలోచించడు. మిగతావి లేకపోయినా అట్టే ఏడవడు. ఏడవడు కాబట్టే అతనికి తరచు ఏడవవలసిన అగత్యం లేకుండానే రోజులు వెళ్లిపోతున్నాయి.

మీసాలరావు ఆలోచిస్తున్నది సాయంత్రం సినిమాకి అప్పు సంపాయించడం ఎలాగా అని. 'మావాడి మనియార్డరు రేపు రాగానే మీ కిస్తాం. 5 రూ. లు ఇవ్వండి' అనాలా, లేక, 'మనియార్డరు రేపు రాగానే మీకిస్తా' అనాలా; అనే వాక్యస్వరూపంగురించి ఆలోచిస్తున్నాడు. గోపాలరావు ఎవరినీ అప్పు అడగడు. మీసాలరావే అడిగి తెస్తే గోపాలరావు తీర్చేస్తాడు. మీసాలరావుకి సినిమా అప్పటి సమస్య. దానికోసం అప్పుకి గోపాలం తాకట్టు.

హఠాత్తుగా గోపాలం "మీసాలం" తాలూకు భుజం తట్టాడు. "ఒరేయ్ పంతులూ! ఆ అమ్మాయి ఛాలా బావుందిరా" అని.

మీసాలరావు పరాకుగా, యథాలాపంగా, "దానికేం అప్లికేషన్ పడేయ్" అన్నాడు. ఆ దీపావళినాడు ఆ "ఛాలా బావున్న అమ్మాయి" గోపాలం హృదయంలో దీపం వెలిగించింది.

దరిమిలాను గోపాలం ఆరోడ్డుని మెయిన్ రోడ్డుగా చేసుకున్నాడు. పది రోజుల తరువాత ప్రేమలో ఖాయిలాపడ్డాడు.

ఇంటినుండి డబ్బు వచ్చినా గోపాలం కోలుకోలేదు. ఆ 'ఛాలా బావున్న' అమ్మాయికోసం తపస్సు మొదలెట్టి కాలేజీ ఎగేశాడు... తను ఛాలా బావుండడు. ఆ అమ్మాయి ఛాలా బావుంటుంది... ఎలాగ? గోపాలం గడ్డం పెంచాడు. మంచం పట్టాడు. అంటే లేవలేడని కాదు. లేవదలచలేడని. ఆ పిల్ల తనవంక కన్నెత్తి చూడదు. చిరునవ్వు విసరదు. వ్యవహారం స్తంభించిపోయింది. ఇంకెలా? "ఇంకెలా..

# ★ కుమార సంభవమ్ ★

ఇంకెలా.... బ్రతుకిలా..." అని విరహగీతి మొదలుపెట్టాడు గోపాలం స్వంత ట్యూన్‌తో. ఒకరోజు ఊరుకుని మీసాలరావు నిష్కర్షగా చెప్పాడు—"వెధవ సినిమా వేషాలేస్తే తంతా జాగర్త" అని. అతనికి గోపాలం బాధ చూసి బాధపుట్టింది. ఆ బెంగతోనే గోపాలంసిగరెట్లు అదే పనిగా కాల్చేస్తున్నాడు మీసాలరావు.

హఠాత్తుగా ఒకరోజున గోపాలం రూముకి తుకారాం అనేవాడు వచ్చాడు ఏడురూపాయల అప్పుకోసం. అతను ప్రతి నెలా వచ్చేస్తాడు. అప్పిచ్చెయ్యి అంటాడు. 'ఆ తరవాత ఇస్తాలే' అని కూడా అంటాడు. రెండో మూడో సలహాలు పారేసి, బోలెడు నవ్వేసి పిచికలా పారిపోతాడు. ఈ తుకారాం కేవలం కార్యవాది. లవ్వూ గివ్వూ హృదయం గిదయం తెలియవు. దృక్పథం బోలెడు విశాలం, చెన్నపట్నం బీచిరోడ్డులా.

ఆ అమ్మాయి బావుందోయ్. అప్లికేషన్ పడేయ్. వారి హెూర్ అంటే వాళ్ల నాన్నతోనూ మీ నాన్నతోనూ మాట్లాడేయ్. ఆపైన హాయిగా ఉండేయ్. అవునుగాని నాకో పావలా అప్పిచ్చెయ్ మళ్లా ఇస్తాలే" అంటాడు గబగబా.

ఈసారి రూములోకి వస్తూనే గోపాలాన్ని చూశాడు. 'ఏరా అలా వున్నావ్ లవ్వా?...' అన్నాడు.

గోపాలం మాట్లాడలేదు. మీసాలరావు నిట్టూర్చాడు.

"నువు చెప్పవయ్యా సెక్రటరీ!"

"ఔను."

"ఎవర్రి?"

"ధఫ్" అన్నాడు గోపాలం.

"ఓహో...ఎవరా పిల్ల? ఎప్పుడు? ఎలా వచ్చిందీ ఉపద్రవం?"

"ఓ అమ్మాయి. మొన్న దీపావళినాడు.. ఏముందీ... ఈ ఫేసు ఆపేసుని చూసింది. మనవాడు మంచం పట్టాడు." అన్నాడు మీసాలరావు.

"చవలాయీ లే. వాడెవడో బ్రూసు కామోసు ఏడుసార్లు సాలెగూడు కట్టాడు. వాడి ఓపికచూసి బుద్ధితెచ్చుకో. నీటుగా తయారయి రోజా కనపడు. చూడు. నా సలహా అడిగితే, ఝూంమని మీ వూరెళ్లి మీ నాన్నని పిల్చుకొచ్చి మాట్లాడించు. పెళ్ళాడు ఎందుకీవెధవగోల. వస్తాడు గుతే, నా సలహా పాటించడం మంచిదంటాను. అవునుగాని ఓ నాలుగో అయిదో ఉంటే ఇవ్వరా. నెలాఖరున ఇస్తా."

గోపాలానికి ఈ సలహా నచ్చింది. ఐదు రూపాయిలు ఇస్తూ మెచ్చుకోపోయే లోగానే తుకారాం వెళ్ళిపోయాడు.


* * *

"ఈ పిల్లని నేను పెళ్ళాడి తీరతా" అని మర్నాడు శపథంపట్టాడు గోపాలరావు. ఆ పిల్ల పేరు రాధాసుందరి. రాధాసుందరి చాలా బావుంటుందని గోపాలం అంటాడు. అంటే రాధ. నాజూగ్గా పొడుగ్గా ఉంటుంది. చామనచాయగా ఉంటుంది. కళ్లు సన్నంగా నల్లగా ఉంటాయి. పెదిమలు పన్నంగా ఉంటాయి. ముదురు కోలగా ఉంటుంది. జుట్టు నల్లగా సాఫీగా ఉంటుంది, ఒక్క ఉంగరం కూడా లేకుండా. నుదుట దోసగింజ ఆకారంలో ఉండే తిలకం దీపకళికలా వెలుగుతుంది. చెంపలు విశాలంగా ఉంటాయి. నవ్వినప్పుడు రెండు సొట్టలు కనపడతాయి ముక్కు సన్నగా పొడుగ్గా ఉండి చివర కొనదేరి...చాలా బావుంటుంది.

మీ యింటికి రేడియో ఎంతయో అవసరము—
ఈ అద్భుతమైన క్రొత్త రేడియో బ్యాటరీని
మీ సెట్టుకు వాడిచూడండి

శక్తి ఇమిడియున్నదీ
కొనుటకు చవుక అయినదీ
నమ్మకము గలిగినదీ
దీర్ఘకాలము పనిచేయునదీ

ఇతర రేడియో బ్యాటరీలవలెగాక ఈ "ఎవరెడి" "మినిమాక్సు" రేడియో బ్యాటరీలలో అధికశక్తినిచ్చు పదార్థములు ఎక్కువగా ప్రతి ఘనాంగుళమునందు యిమిడ్చబడినవి. ఈ సెల్లు చదునుగానూ, పలుచగానూ నిర్మింపబడి తక్కువ సైజు బరువును గలిగి యున్ననూ, పూర్తిశక్తినిచ్చి దీర్ఘకాలము పనిచేయును





EVEREADY
TRADE MARKS
MINI-MAX
ఎవరెడి మినిమాక్సు రేడియో బ్యాటరీలు
నేషనల్ కార్బన్ తయారు

NCM 3903

# ★ కుమార సంభవమ్ ★

'పీడ వాపుండను' అంటాడు గోపాలం. గోపాలం సన్నగా నల్లగా ఉంటాడు. ముక్కు చాలా బలంగా ఉంటుంది. పెదిమలు కొంచెం లావుగా, దిక్కు వట్టు ఉంటాయి. కళ్లు - కౌటుక రేఖలవలె - ముడుచుకుని ఉంటాయి.




గోపాలం ధాలా బాపుండడు.

"అందుకే ఆ పిల్ల నీకు దొరుకుతుందిరా. ఆ పిల్లచూపులే చెప్పాయి నాకు. పూర్వ జన్మ సుకృతంవల్లే నువు చూశావు. చూసి చూడటంతోనే తలక్రిందులై పోయావు. నే నయ్యాన్నా? లేదు. అదే - అదే - అదే నిదర్శనం." అనే వాడు మీసాలరావు.

"ఏడిశావులే మరి వాగుడు మానెయ్ పూర్వజన్మంకాదు ఏంకాదు" అనేవాడు గోపాలం.

ఒకరోజు మీసాలరావు వేదాంతిలా మొహం పెట్టి "అబ్బీ ఇప్పుడప్పుడే ఎక్కడికీ లేరానీకు. రేపొద్దున ఓకొడుకునికని, వాడు ఉద్ధరిస్తే 'పుత్రోత్సాహముతండ్రికి సుమతీ' అని చదివేసి పూర్వజన్మ సుకృతఫలం అనుకుంటావు. నీ పెళ్లాం సుఖపెట్టినప్పుడు ఓహో 'ఎన్నో నోములు నోచినగానీ' అని పాడుకుంటావులే" అన్నాడు.

"పరిగెట్టుకెళ్ళిపోయి సిగరెట్లు కొనుక్కురా" అన్నాడు గోపాలం.

* * *

రాధగురించి గోపాలం ఊహించుకునే స్వప్నాలు రాధని పెళ్ళాడడంపై కాదు. రాధని పెళ్లాడాక ఓ కొడుకుని కన్నాక వాడు వాలుగెళ్లి వాడెనాక ఉండే సంతోషం గురించి మీసాలరావు హేళన చేసేవాడు.

పట్టుకుని పాతికేళ్లున్న నీకు పిల్లలమీద మన సేమిట్రా అని ఒకరోజు గోపాలం మందలించి ఇలా అన్నాడు:

"ఏడిశావులే. రేపు మావూరు వెళ్తున్నాం మనిద్దరం. నీకు పెళ్లి సంబంధం చూశాను" అన్నాడు గోపాలం.

మీసాలరావు తుళ్ళిపడ్డాడు. "నాకు పెళ్లేమిట్రా నీ బొంద. మా డెకరాం మాగాణీ మినహా చుట్టపక్కా లెవ్వరూ లేరు. ఉద్యోగం లేదు - సద్యోగం లేదు"

"సిగరెట్లు కొనుక్కురా పోయి." అన్నాడు గోపాలం చిరాకుగా.

"డబ్బులేవు.!

"అరువు తేరా."

"వా డివ్వ నన్నాడు."

"ఒరేయ్. మీసాలూ! శుభవాఁ అని పెళ్లిగోడవ మాట్లాడుతున్నపుడుకూడా ఈ విడు పేమిట్రా. పేపర్లమ్మేసేనా వట్లు కొచ్చాయి. మనకు బాధలేదు."

"మనసుకు మళ్లా కొత్తగా విసుగొచ్చింది రోయ్!"

"మా నాన్న ఓ దేశవాళీ పిల్లని నాకు పెళ్ళిచెయ్యాలని మోజుపడుతున్నాడు. అందుకని నన్ను మావూరు రమ్మన్నాడు. మా నాన్న... ఒరేయ్. ఈ సిగరెట్టు పీకల్లో నేను కాల్చిపారేసిన వేవో నువ్వు

తగలేసిన వేవో గుర్తుపట్టగలవురా కొంప రరీగా అదైనా ఏడుస్తా. మనసు బావు లేదు." అన్నాడు గోపాలం.

"ఏడిశావు లేవోయ్. మనసు మనకెప్పుడు బావుందిలే...ఏదో ఓ పీక అంటించు. ఇందులో మళ్లా నీదీ నాదీ ఏమిటి. మహా మడికట్టుకు కాల్చినట్టూ ఎంగిలి పేకల భాగోతం ఎరగనట్టూను.

"నట్టూ లేదు డ్రైవరూ లేదు. అగ్గిపెట్టి ఇలా పారెయ్...అసలు సంగతి చెప్తా."

"ఒరేయ్. విట్టు. విట్టు జ్ఞాపకం వచ్చింది రోయ్. తుకారాం చెప్పాడు మధ్యాహ్నం. తెలుసా?" అన్నాడు మీసాలం హుషారుగా.

"తెలీదు, నువ్వు చెప్పొద్దు. తుకారాం గాడి విట్టు అయితే అంతకన్నా ఒద్దు. అయినా వాడెక్కడ దొరికాడురా నీకు?"

"వాడు నాకు దొరకలేదు. మనం వాడికి దొరికాం...అదిసరే. విట్టు ఏమిటంటే ఓ నరుడు తన తాలూకు కారుడ్రైవర్ని పిలిచి నువ్వు డ్రైవరు లేవోయ్ అన్నాట్ట. ఆ డ్రైవరు కంగారుపడి,...ఏవిట్రా గోపాలం. పెద్దఫోజూ నువ్వూను. అష్టకష్టాలూ పడిపోతున్నవాడిలా నెత్తిన చేతులేమిట్రా! తీసెయ్...ఏం. ఆ డ్రైవరు లేవున్నాడంటే..."

"ఒరేయ్ మీసాలం. నీకు దండం పెడతా. హాస్యాలకేం. రేపు రైల్లో చెప్పుకుందాం కాని, అగ్గిపెట్టిఇచ్చి చెప్పేదివిను. నిజంగా పెద్దచిక్కు వచ్చిపడిందిరా...

"అలాగట్రా!" అంటూ మీసాలరావు లేచి, అగ్గిపెట్టీ, కొత్త సిగరెట్టూ ఇచ్చాడు. గోపాలం విస్తుపోయాడు.

'ఎక్కడిదిరా ఇది!?


'ఎమర్జెన్సీ స్టాకులే.'

'ఒరేయ్. నీది నిసత్తైన మంచి హృదయంరా.

బ్రదర్ నీ వెధవతైరు నాకు తెలిసుండి కూడా తలకిందులై పోతున్నానురా. చేతిలో డబ్బుంటే భోజరాజులా నిన్ను గౌరవిద్దును సుమీ ! ... సరేలే కాని, ... పంతులూ...మీసాలం! ... ఇవాళో బలే ప్లాను వేశాను విను. మానాన్న మోజుపడే సంబంధాన్ని నీకుఅంటకట్టి, నేను తప్పించుకుని రాధని పెళ్ళాడాలని ... ఏది ... చూశావూ?"

"ఇంత వెధవప్లాను ఎపుడు వేశావురా నన్ను ఇరికించుతూ?"

గోపాలం గట్టిగా నాలుగు దమ్ములు లాగి, సిగరెట్టువంక చూసి పదారు గజాల పొడుగు నిట్టూర్పు విడిచాడు. "అబ్బాయ్. మీసాలం. బుద్ధిగా కూర్చుని వినెయ్. అంతా చెప్తా...ఇవాళ మానాన్న ఉత్తరం రాశాడు - ఘాటైన ఉత్తరువులు వేస్తూ... ఉహూఁ...అలా కాదు... మొదట్నించీ చెప్తా - అనగనగా మాయింట్లో మాబామ్మ. చాలా మంచిదిలే. అయితేనేం. కోపిష్టి - హైగా తిక్క. మా నాన్న కూడా ఆవిడ గీసిన గీటు దాటడు. ఏం? వినగా వినగా మా పక్కింటి సుబ్బలక్ష్మికి ఇంకో బామ్మ. మాబామ్మ పేరు సూరమ్మ; సుబ్బలక్ష్మి బామ్మ పేరు సుబ్బమ్మ. సుబ్బలక్ష్మి బావుంటుంది. కాని నాకు నచ్చదు. పోట్లాట వచ్చిందిలే నాకూ దానికీని. అదలా ఉంచు. తరవాత చెప్తా. సరే రెండుబామ్మలకీ మంచి నేస్తం. ఇద్దరూ రోజూ మధ్యాహ్నంపూట వత్తులు చేసుకుంటూ, కృష్ణారామా అనుకుంటూ, కోడళ్ళని ఆడిపోసుకుంటూ సుఖంగా ఉండేవారు. నా కర్మంకాలి వాళ్ళకి ఏదో పోట్లాట వచ్చిందిట ఆఁవటా మునిమనవణ్ణి ఎవరు ముందు ఎత్తుతారూ అని పోటీ వడ్డారట. మా బామ్మకి చెట్టంత మనవణ్ణి నేను, ఆ బామ్మకి గుజ్జుమంత మనవరాలు సుబ్బలక్ష్మిని. ఇద్దరికీ పెళ్ళికాలేదు. పెళ్ళయాక, ఎవరు ముందు పిల్లాణ్ణికంటే వాడి



# ★ కుమార సంభవమ్ ★

బొమ్మ గెల్చినట్టుట. గెల్చిన బొమ్మ ఓడిన బొమ్మకి ఒక లక్ష వత్తుల నోముఫలం ధార పోయడం కాకుండా, గెల్చిన బొమ్మని కాశీయాత్ర చేయించాలని పందెంట. ఇదంతా విశేషంగా ఉంది. వచ్చిన చిక్కు ఎక్కడంటే మా నాన్నకి బ్రహ్మాండమైన ఐడియా వచ్చెయ్యటదగ్గిర. బొమ్మల తగవు ఏమంత అమోఘంగా లేదని ఆయనకి అనిపించిందట. ఇప్పుడు ఆ సుబ్బలక్ష్మిని నాకు కట్టపెట్టేస్తే బొమ్మల పోటీ ఎలా జరుగగలదు? ఇదీ మా నాన్న ఆలోచన. సుబ్బలక్ష్మికి తండ్రి లేడులే. మాఅమ్మ వాళ్లమ్మతో మాట్లాడి ఒప్పించిందట. ఇక నేనే తరువాయి. రేపు నేను వెళ్లగానే ఈ అరణ్యమెంటు యావత్తూ బొమ్మలకి బోధపరచి వాళ్లను ఒప్పిస్తారట. ఏం.. ఇప్పుడూ..."

మిసాలరావు గట్టిగా నిట్టూర్చాడు. "పంతులూ ఆపరా ఆపు. నీకు మతిపోయింది. సిగరెట్లూ, టీ తెస్తా ఉండు" అన్నాడు.

"బాబ్బాబు. నీ ఇష్టం ఏదైనా చెయ్యి కాని మతి మాత్రం పోగొట్టుకోకు. నీమీద చాలా ఆశలు పెట్టుకున్నా" అన్నాడు గోపాలం.

పాత పేపర్లకట్ట చంక పెట్టుకు ఎగిరిపోయాడు మిసాలరావు. ఐదు నిమిషాలలో సిగరెట్లు పట్టుకునీ, టీ పట్టించుకునీ వచ్చేశాడు. ఇద్దరూ టీ తాగి, సిగరెట్లు ముట్టించారు.

హఠాత్తుగా తుకారాం దుమారంలా వచ్చిపడ్డాడు.

"ఏరా గోపాలం! ఖులాసా ఆ? లవ్వెంత దూరం వచ్చింది?" అన్నాడు.

"ఎంత కావాలి?" అన్నాడు హుషారుగా గోపాలం మధ్యలో అడ్డు తగిలి.

"మూడు"

"లేదు"

"అర్జెంటురా"

"రేపు రా."

"సరే సిగరెట్టేనా పారెయ్" అంటూనే తుకారాం ముందుకు వాలి, ఓ సిగరెట్టు అంటించి, ఇంకోటి జేబులో వేసుకుని లేచి చక్కాపోయాడు.

"హారినీ!" అన్నాడు కొయ్యబారిన మిసాలం తేరుకుని. "ఎంతలో ఎంతపని జరిగిపోయిందిరా. క్షణం క్రితం ఐదు సిగరెట్లు తెచ్చాం. 'ఇహ మనవే నే మనసా' అనుకున్నాం సంతోషించాం. ఇంతలో ఈ వస్తాదు తుకారాంగాడు ఇలా తెగలా వాలి రెండు పట్టుకపోతాడూ! ... కప్పుకీ లిప్పుకీ దూరం అన్నారు దొరలు ... గోపాలం ఒకటే సిగరెట్టు మిగిలింది. మనకి మళ్ళీ చెరిసగం ఏడుపు తప్పలేదు"

గోపాలం విసుక్కున్నాడు - హుందాగా "ఏడుపు ఆపరా. ఎంతకని ఈ వెధవగోడవ. చెరిసగం ఎందుకు? అది నాకిచ్చెయ్ లేకపోతే నువ్వు తీసుకో. జీవితాలకు సంబంధించిన సమస్యలు చర్చిస్తున్నప్పుడు ఈ పిడకల వేటేమిట్రా" అన్నాడు.

"సరే అయితే నేనే తీసుకుంటాలే. కథ చెప్పు. కాని పత్రికల అడుగున రాసుకునే కొటేషన్లలా జీవితం గ్రాటా అనకు. నాకు చిరాకు." అన్నాడు మిసాలరావు.

"చెప్పేస్తా విను. ఏం లేదు. నువ్వూ నేనూ రేపు మావూరు వెళదాం. నేను మా నాన్న కాళ్ళావేళ్ళాపడి, ఆ సుబ్బలక్ష్మి సంబంధం నాకు బదులు నీకు కుదిర్చేలా చేస్తా. కట్నాలూ కానుకలూ ఇస్తారు. నోరుమూసుకు అవి తీసుకు, దాన్ని చేసుకు బాగుపడు. మెల్లిగా ఇక్కడ ఉద్యోగమో వ్యాపారమో ఏదో ఒకటి చూసుకోవచ్చు. ఈవంకన రాధ సంగతి చెప్తా మాబామ్మకీ అమ్మకీ. హాయిగా మావూళ్ళోనే మనిద్దరం పెళ్ళాడేద్దాం."

"మరి రాధో?"

"రాధని నేచేసుకుంటున్నాగా"

'మనిద్దరం అన్నావు—?'

"ఒరేయ్ చవటజోకు పూర్తిగా మానెయ్. చిరాకేస్తుంది...ఏం సరేనా? దాన్ని పెళ్లాడతావా?"

"చూడకుండా ఎలాగరా" అంటూ నసిగాడు మిసాలరావు.

DONATED BY
Prof. G.V.S.L. NARASIMHA RAJU
Former Professor of Library & Information Science & Chief Librarian, Andhra University


అద్దంలో

మీ రూపం!

మీ చర్మాన్ని మీ రూపాన్ని రక్షించి కాపాడుకొనుట అవసరం. చర్మాన్ని కాపాడుకొనుటకు మార్గం ఒకటే అని బుద్ధిశాలులగు బాలికలు గ్రహించిరి. వీరు ప్రతిరోజు హాజిలైన్ స్నో ను "'Hazeline' Snow" తమ మృదువైన చర్మానికి ఉపయోగింతురు. ఇది చర్మంమీద ఆగి చర్మానికి మృదువుతనము, తెల్లదనము మరియు ప్రకాశాన్నియిచ్చును.




"'HAZELINE' SNOW" (TRADE MARK)

"'హాజిలైన్' స్నో" (ట్రేడ్ మార్క్)

బరోస్ వెల్కమ్ అండ్ (ఇండియా) లిమిటెడ్

# ★ కుమార సంభవమ్ ★

"నేను చూశానురా. నాకు నచ్చిందిగా"

"ఔనుగాని గోపాలం! చెట్టంత మొగాడివి నువ్వు పల్లీగ్గా నచ్చిందని ఒప్పేసుకుంటున్న పిల్లని నే నెలా చేసుకోనురా?"

గోపాలం విసుక్కుంటూ ఐదో సిగరెట్టు తీశాడు.

"ఆ! ఆ. ఆ! అది నాదిరోయ్. వెధవ్వేషా లెయ్యకు."

"రెండు దమ్ములు లాగిస్తాలేరా గావు కేకలు పెట్టకు. చెప్పేది విను. సుబ్బలక్ష్మి నీకు కాబోయే పెళ్ళాంగా నాకునచ్చింది. నాకంటే నాకుకాదు. చిన్నప్పటినుంచీ నాకూ దానికీ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. మూడేళ్ళక్రింత కాబోలు ఓసారి తెలీక 'నన్ను పెళ్ళాడుతావా?' అని మా అమ్మ నాన్నా అంతా ఉండగా అడిగేశా. థూ అని చక్కాపోయింది. అప్పటినించీ ఊరందరికీ నేను రౌడీరాలుగాయి వెధవ ననీ, బీడీలు కాలుస్తాననీ, మా బాబుగారి బట్టలపెట్టిలో డబ్బులు కాజేస్తాననీ చాటించింది. ఆ రోజుల్లో లోకల్ జాలీయట్లంతా, లోగడ వెలిగించిన దీపాలు ఆరిపేశారు. ఇదంత పూర్వకథలేగాని, ఇప్పుడు సుబ్బలక్ష్మి చక్కటిపిల్ల. పదహారణాల తెలుగుతనం ఉంది. నీలాటి వెధవల్ని చక్కదిద్ది గొప్పవాళ్లని చేస్తుంది. నే నెలాగా గొప్పవాణ్ణి కాబట్టి నాకు అవసరం అనుకో. పైగా నాకు రాధ కావాలి. చూశావూ. రాధ కావాలి. రాధని తప్ప ఎవర్నీ పెళ్లాడను. రాధ కాకపోతే బ్రతుకంతా చీకటి. అంతా..."

"హాల్డాన్" అన్నాడు మీసాలరావు.

* * *

గోపాలరావు తండ్రి భీమశంకరంగారు కచ్చేరీకి బయలుదేరుతూ గోపాలం మీసాలం గుమ్మంలో బండిదిగడంచూశి ఆగారు. మాటా మంతీ అయ్యాక, గోపాలం మీసాలాన్ని స్నానానికిపంపి, చావట్లోకి వచ్చేసరికి తండ్రి ధుమధుమ లాడిపోతున్నాడు.

"వా డెవడోయ్! ఆ మీసాలవాడు! కాపోయినా అంతలేసి మీసా లేమిటోయ్ ఢంకాపలాకు ఆడేవాడిలాగ? మంచీచెడ్డా లేదు?"

గోపాలం సవినయంగా చెప్పాడు. "అతనిపేరు జి.వి. మీసాలరావు నాన్నా."

"మీసాలరా వేమిట్రా! మీసాలరావూ పీపాలరావూను. కులం గోత్రం ఊరూ పేరు లేవా ఏమిటి?"

"ఉంటాయి నాన్నా. పేరూ అదీ కుస్తీ లేదు. సాయంత్రం చెబుతా."

భీమశంకరంగారు గొణుక్కున్నారు. 'అక్కే ఎందుకూ. ఆఫీసుకి సెలవుపెట్టి అరుగుమీద కూర్చుంటా. రాసియ్యి కంతశా వేస్తా" అంటూ.


"అదికాదు నాన్నా అతను చాలా మంచివాడు."

"ఏడిశావ్. మధ్య నీ సర్టిఫికేటేమిటోయ్! వెధవ సర్టిఫికేటూ బోడి సర్టిఫికెటూనూ. నేనేం లేచిపొమ్మనలేదుగా... ఊఁ...పరీక్షలు తగలేశావా లేదా."

'లేదు' అంటూ తన గదిలోకిపోయాడు గోపాలం. భీమశంకరంగారు ఆఫీసుకి వెళ్ళిపోయారు.

తరవాత గోపాలం మీసాలరావుకు కేక వేశాడు. "ఏమిట్రా. ఆ వెధవమీసాలు నువ్వెందుకు—అక్కరు సాదుమాలాగ! తీసి పారేయ్... కాపోయినా పెళ్ళికానివాడివి




లల్లూరాం అండ్ కో

(స్థాపితము 1928.)

ఏళ్ళ సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన

* ఇనుప పెట్టెలు * ఉక్కుబీరువాలు

* క్యాషు బాక్సులు

లల్లూరాం అండ్ కో

వెలగలేటివారి వీధి, :: విజయవాడ - 1.

"కొత్త షోరూమ్ - మారుతి సినిమా ఎదురుగా."

నీకు బుగ్గ మీసా లెందుకురా......అవును గానీ, నీ అసలు పేరేమిట్రా?"

"శివమూర్తి" అన్నాడు మీసాలరావు తిక్క దిగిపోయి.

భోజనా లయ్యాక, మీసాలరావుని ఊరి మీదకి తోలేసి, బామ్మదగ్గరకు చేరాడు గోపాలం. వాళ్ళమ్మ సీతమ్మగారు ఎదురింట వైకుంఠపాళీ ఆడబోయింది.

"బామ్మా" అన్నాడు గోపాలం గారాబుగా.

"రా నాన్నా—కూర్చో" అంది బామ్మ లాలనగా.

"చిక్కిపోయావు బామ్మా."

"లేకపోతే బలుస్తానుట్రా పిచ్చి తండ్రీ ఏమిటో పోయే రోజులే కాని, వచ్చే రోజులు కావుకదురా."

"అవేం మాటలే బామ్మా. నువ్వు కాబట్టి ఇంతకాలం ఇంత ఇదిగా ఉన్నావు. ఇదే మేమయితేనా..."

"చాల్లే నా సంగతే చెప్పావు. మీ తాతగార్ని చూశావో లేదో—నువ్వు బాగా చిన్నవాడివిలే అప్పుడు...ఆఁవటా...... ఆయనేం ఒళ్ళు బిగిని—"

గోపాలం కంగారుపడ్డాడు. తాతగారి పురాణం మొదలుపెట్టనిస్తే తెల్లారిందే. వెంటనే జాగ్రత్తపడ్డాడు. "ఔను గాని బామ్మా లక్షవత్తుల నోముకి లక్షవత్తులూ నువ్వే చెయ్యాలటకదూ?........ఎన్నయ్యాయి?" అన్నాడు.

పది నిముషాలకి, తాతగారి ప్రసక్తినుండి లక్షవత్తుల వ్రత ప్రశస్తికి వచ్చింది బామ్మ. ఆకాడినించి నోములూ స్త్రీలవ్రత కథలూ, రాములవారి గొప్పతనం మొదలైన పురాణ గాథలనీ గోపాలం ఓపిగ్గా ఆలకించాడు. కుశలాయకం పాట విన్నాడు. రాములవారిని చూసి దశరథుడు ఉప్పొంగిపోవడం మళ్లా ఆయొక్క రాములవారు తమ కొమాళ్లయిన కుశలవులను చూసి సంబరపడిపోవడం చెప్పింది బామ్మ...పుత్రుడు పున్నామ నరకంనుండి రక్షిస్తాడని చెప్పింది.

గోడ గడియారం రెండు వేసింది.

"రెండు" అంది బామ్మ ఆవలిస్తూ.

"మరీ. ఓకునుకుతియ్యి బామ్మా" అన్నాడు గోపాలం.

"ఏంకునుకునాయనా. ఒకటే పెద్ద నిద్రవే...నీకడుపున ఓ ఖకాయికాస్తే అది కాస్తాచూసి, నిశ్చింతగా మీ తాతగారి దగ్గరకుపోతాను - ఏలో కానున్నాడో మారాజు -" అంది బామ్మ.

అటూ ఇటూ చూసి, ఎవరులేరుకదా అని సిగ్గు అభినయంచేశాడు గోపాలం. "ఏమిటో బామ్మా నువ్వు మరీని" అంటూ.

"అవునురా. వచ్చే దీపావళి పండుక్కి నువ్వు పండంటిపాపాయిని కనాలి. సుబ్బమ్మ నాతో పోటీ వేసిందిలే. తన మనవరాలే ముందరకంటుందని. చూద్దాంగాఅన్నా"

"ఏడిశిందిలే" అనేశాడు గోపాలం. బామ్మ ఊహ ముచ్చట పడిపోయింది. "నాతండ్రే" అంటూ మెటికలు విరుచుకుంది. "నామాట నిలబెట్టుబాబూ చచ్చిన వెళ్ళాడి" అంది.

"బామ్మా! అయితే విను. నాన్నం... నాన్నం...ఆ సుబ్బలక్ష్మిని నాకే అంటకట్టేద్దామని పన్నాగం వేస్తున్నాడు. 'బామ్మ కోప్పడుతుందినాన్నా' అని నేను అక్కడికీ చెప్పిచూశా. బామ్మ సుబ్బలక్ష్మి బామ్మతో పోటీ వేసిందీ అనికూడా చెప్పాను. 'అఁ. నీ చెప్తాలేవోయ్ వెధవాయీ' అని నన్ను కోప్పడ్డాడు. బామ్మాబామ్మా సుబ్బలక్ష్మిని నాకు చెయ్యొద్దని నువ్వు గట్టిగా చెప్పుబామ్మా. ముఖ్యంగా నీపోటీ ఏమవుతుందోచూసుకో మధ్యనాకేం! ఆ సుబ్బమ్మ నిన్ను ఇంక రోజూ వెక్కిరిస్తుంది"

'నిజమేస్మీ' అంది బామ్మ సాలోచనగా ముక్కు మీద వేలేసుకుని.

The World's Most Famous
Motor Oil
VEEDOL PREMIUM
VEEDOL
MOTOR OIL
టైడ్ వాటర్ ఆయిల్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
ఏజంట్లు: ప్యారీ అండ్ కంపెనీ, లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 12, మద్రాసు 1.

## ★ కుమార సంభవం ★

పావుగంటలో చకచకా మీసాల రావు గొప్పతనం, రాధమ్మ చక్కదనం, పెద్దలయెడల — బామ్మల యెడల తనలాగే రాధకి ఉంటేభక్తి, తాత గారు తనకి కలలో దర్శనమిచ్చి 'సుబ్బ లక్ష్మిని వద్దురా, రాధనే పెళ్లాడు' అని చెప్పడం, అన్నీ బామ్మకి నూరిపోశాడు గోపాలరావు.

"బామ్మా ఇదంతా నీకు చెప్పినట్లు యేడో ప్రాణి చెవిన పడరాదు. నామీద ఒట్టు." అనేశాడు చివర.

బామ్మ ఒప్పుకుంది. "మీ నాన్నకి నేను గట్టిగా చెప్తానులేరా...ఔను గాని ఆ రాధ మన శాఖ పిల్లేనా."

"హాయ్యో బామ్మా! నువ్వెంత అమాయకురాలివి! చూస్తూ చూస్తూ ఇంకో కులం వాళ్ళని నేను చేసుకుంటానా...వాళ్లు మన కన్న నిష్ఠకలవాళ్లు తెలుసా? - నీఅంత కాదనుకో - రాధ అమ్మమ్మ కూడా లక్ష వత్తుల నోము నోచింది. నిన్ను గురించి నేను చెపితే, ఊహు ఇదైపోయి, ఎప్పుడూ అక్క గారు అక్కగారు అవటాంటూ నీమాటే అంటూఉంటేదనుకో..." దూరం ఆలోచించి ఇంకో సంగతి కూడా వెల్లడించాడు గోపాలం. "అయితే నేం, పాపం. మొన్ననే పోయిందిలే."

"అయ్యో పాపం! మంచివాళ్లకి రోజులు కావురా నాయనా." అంది బామ్మ.

"మరే, మరే - అంతేకదూ. రాధ నీ నన్నూ మాని చిలకా గోరువంకా అంటూ ఉంటేది. నువ్వు చూస్తేకూడా మెచ్చుకుంటావని అదిడే చెప్పేదిస్మీ బామ్మా?"

"కాదు మరీ" అంది బామ్మ. "ఒరేయ్, గోపన్నా. రాత్రి మీ నాన్నతో అమ్మతో నే మాట్లాడతా. నీకు ఆ రాధమ్మనీ, ఆ మీసాల పిల్లాడికి సుబ్బలక్ష్మినీ ఇమ్మని చెప్తా. చూస్తే ఆ పిల్లాడూ బుద్ధిమంతుడల్లెనే ఉన్నాడు. ఇందాక నన్ను పలకరించి 'బామ్మగారూ కులాసావా అండీ అవటా' అన్నాడు. వినయం వందనం ఉన్నట్టే ఉన్నాడులే. ఒరే అబ్బీ. చూస్తాగా. ఏ జంటముందు కొడుకుని కంటుందో."

"సరే బామ్మా. పడుకో కాస్సేపు. అవును కాని,...అన్నట్టు బామ్మా! అర్జంటుగా ఓ పదిరూపాయిల పావలా అర్ధణా కావాలి. పాటల పుస్తకం పెద్దది అమ్మొచ్చింది. అది చదివెయ్యాలి"


"పదిరూపాయలే" అంది బామ్మ.

కారు చౌక అన్నమాట. ఆపైన పావలా అర్ధణా ఉంది చూశావూ? అది టాక్సు. అంటే పన్ను అన్నమాట. సర్కారు వాళ్లు ఒకేసి పుచ్చుకుంటారులే...నాన్న నే అడుగుదును కాని, చూశావు బామ్మా ఈ పెళ్ళి పేచీ ఒకటొచ్చి పడిందికదూ..."

"అవున్నాయనా...అవును...నే ఇస్తానుండు." అంటూ బామ్మ లేచి పదిరూపాయల పావలా అర్ధణా ఇచ్చేసింది. "బామ్మా బటాణీలు కొనుక్కుంటా నాకో అర్ధణా ఇయ్యవూ" అన్నాడు గోపాలం - నిజాయితీ బుజువుకి. ముసిముసి నవ్వులతో బామ్మ అణా ఇచ్చేసింది.

"మళ్లీ వచ్చే దీపావళికి మునిమనవణ్ణెత్తాలి" అంది బామ్మ నమస్కరించిన గోపాలాన్ని ఆశీర్వదిస్తూ.

"ఏడిశావులే బామ్మా" అనేశాడు గోపాలం గబుక్కున - మీసాలరావుదగ్గిర అలవాటు కొద్దీ.





రంగు రంగు పూలు పూయు
పువ్వొత్తులు! పువ్వొత్తులు!

## ★ కుమార సంభవమ్ ★

"జౌరా! హౌరా! ఎంత పొగరు!" అంది బామ్మ. గోపాలం నాలిక్కర చుకున్నాడు. అటు చూస్తే అమ్మ వచ్చేస్తోంది 'గోపన్నా' అంటూ. టైము లేదు.

"హౌరా లేదు కలకత్తా లేదు. పార పొలైంది. కోప్పడకు బామ్మా!" అంటూ తుర్రుమన్నాడు ఎల్. కె. గోపాలరావు.

*    *    *

ఎల్. కె. గోపాలరావుకి రాధమ్మనీ, జీవీ మీసాలరావుకి సుబ్బలక్ష్మినీ ఇచ్చి పెళ్ళి చెయ్యాలని బామ్మలిద్దరూ గట్టిగా నిశ్చయించారు. అందువల్ల పెద్దలు నిశ్చయించారు. ఫెళ్లుమంటూ పెళ్ళిళ్లు జరిగిపోయాయి. గోపాలరావుకి ఆఫీసునీ చెన్నపట్నంలో గుమాస్తాగిరీ వచ్చేసింది. మీసాలరావు వచ్చిన కట్నంలో చెన్నపట్నంలోనే చిన్న వ్యాపారం పెట్టాడు. వారూ వీరూ ఓ ఇంట్లోనే కాపరం ఉన్నారు ఇలపాటిలేని జంటా అంటూ. దేశమధ్యంలో బామ్మలిద్దరూ మాంఛి హుషారుమీద ఉన్నారు. ఇద్దరూ కలిసిపోయి లక్షవత్తులూ చేసేస్తున్నారు. ఊరూ వాడా కులాసాగా ఉంది.

*    *    *

గోపాలం పట్టపగ్గాలు లేకుండా ఉన్నాడు. రాధతో రోజులు గోపాలానికి కవిత్వం నేర్పాయి. పెరుగుమీద తోరక కోసం రాధ పెట్టే రభస అతనికి హృదయ మంతటితోనూ నవ్వడం నేర్పింది. కొన తేలిన రాధమ్మ నాసిక అతనికి దేముడి శిల్ప చాతురిని బోధపరచింది. రాధమ్మ నిద్రించినపుడు ఆమె నయనాలు అందానికి అర్థాలు చెప్పాయి. రాధమ్మ చూపులు అతనికి ఏం చెప్పేవో చెప్పడం అతని తరం కాదు. రాధమ్మ తరం కాదు.

జీవీ మీసాలరావు జీవిత భాగస్వామిని సుబ్బలక్ష్మి ముద్దబంతిపూలరథమల్లే బొద్దుగా ఉండేది. ఆమె వచ్చాక, అతని జీవితం, లోకం నిండు తనంతో నిండిపోయింది.

*    *    *

ఒక శ్రావణ శుక్రవారం సాయంత్రం పేరంటానికివెళ్లి ఇంటికొస్తున్న రాధమ్మ సుబ్బలక్ష్మినీ డాబామీద నించున్న గోపాలం, మీసాలం చూసి ముగ్ధులై పోయారు.

"నిజంగా వెనక నువ్వన్నట్టు రాధ నా పూర్వజన్మ పుణ్యఫలంరా అన్నీ" అన్నాడు గోపాలం.

"నా పెళ్ళాంమాత్రం ఈమధ్య బ్రహ్మాండంగా బొద్దుగా తయారైందిరా. చిన్నప్పుడు నువు సతాయించావు. ఇప్పుడిది చెల్లుతోంది. స్వతంత్రించి ఓ కూరముక్క కొని ఎరగెను ఈనాటివరకూ" అన్నాడు మీసాలం.

రాధ, సుబ్బలక్ష్మి గుమ్మంలోకి వచ్చేకాడు గోపాలం క్రిందకి పరుగెత్తాడు.

"ఒరేయ్ వన్నింక మీసాలూ గీసాలూ అనకురోయ్! మూర్తీ అను" అంటూ కేక పెట్టాడు మీసాలరావు అనే జీవీ మూర్తి.

"గోపాలంగారూ" అన్నాయి రెండు గొంతుకలు.

త్రుళ్లిపడ్డాడు గోపాలరావుగారు... అప్పులవాళ్లు...పాయిత్రీ యావత్తూ జారిపోయింది. అక్కడికీ గోపాలరావుగారు బానపడెతాడని, హడిలిపోతాడని తెలుసు కాబట్టే, అప్పులవాళ్లు వచ్చారు. వాళ్ళంతా ఉదయం సాయంత్రం షిఫ్టు పద్ధతిలో వచ్చి అడిగిపోతూ ఉంటారు. గోపాలరావు హృదయం మంచిదే. అప్పు తీర్చిపారెయ్యాలనే సత్సంకల్పం ఉందికాని,...ఏవిటో. దానికో రోజు రావాలి. ఘటన ఉండాలి. గోపాలానికి పెళ్ళయిన ఆరునెల్లలోనూ ఎక్కువ



## కళ్లకు మిరుమిట్లు గొలుపు
## పువ్వొత్తులు! పువ్వొత్తులు!

ఫొటోలు : జి. ఎస్. భూషణ్-మద్రాసు.

లేని రాబడి చాలక, పలుకుబడి పెట్టుబడిగా అప్పులు తిప్పతిప్పలుగాచేసి పారేశాడు... అతి కష్టంమీద వాయిదా వేసి పంపేశాడు ఋణదాతలని.

"దాశావా నీ ధర్మమా అని వీళ్లు ప్రాణాలు తీసేస్తున్నారు!" అన్నాడు రాధవంక తిరిగి.

"బాగుందండీ. మధ్య నన్నంటారేంటుకండీ. నేనేం మిమ్మల్ని అప్పు చెయ్యమన్నానా, చేస్తే తీర్చొద్దన్నానా."

"అబ్బే నువ్వేమీ అనలేదు. పీపాలకొద్దీ స్నోలూ, బస్తాలకొద్దీ పౌడర్లూ వేళ్లకొద్దీ చీరలూ...!

"ఔనౌను టన్నులకొద్దీ సిగరెట్లూ."

"ఏదేనా అంటే చీటికీమాటికీ అడుగో సిగరెట్లంటావు..."

"పోన్లెండి. నేనేమీ అనను. ఇంట్లోకి పోనివ్వండి వంట చేసుకోవాలి"

"వెళ్లు. నేనేం కట్టేశానా!" రాధమ్మ బయలుదేరింది.

"ఏయ్...పిల్లా!"

"నన్ను పిల్లా జెల్లా అని పిలవకండి"

రాధ దరదర నడచింది. గోపాలం వెంటబడి, వంటింటి గుమ్మంలో ఆపాడు:

"మాటురాధా! బంగారుతల్లీ అంటాను కాని చెప్పేది కొంచెం విను. అప్పులవాళ్లు నన్ను తినేస్తున్నారు. అందుకని నేను నిన్ను తినేస్తున్నాను. దీనికి ఒకటే దారి. నువ్వు తక్షణం - కనీసం దీపావళిలోగా ఒక్క కొడుకుని కనెయ్యాలి." రాధ చురచుర చూసింది.

"ఏమిటండీ ఈ గోల! మతిపోయిందేమిటి." అంది నవ్వు ఆపుకుంటూ.

"కాదే రాధా. మా బామ్మకథ తెలుసుగా. బామ్మ మూలాన్నే నిన్ను నేను సంపాదించుకున్నాను. లేపోతే సుబ్బలక్ష్మి కాపురం చేసేది. దీపావళినాటికల్లా, వాళ్ళకన్నా ముందుగా నువ్వు మునిమనవణ్ని అందిస్తే వెయ్యిరూపాయిలు లోపాయికారీగా బహుమానం ఇస్తానని బామ్మనాకు చెప్పింది. ఒట్టు వేయించుకున్నా. ఆవిడగాని పందెం ఓడిపోతే ఆ తరవాత ఒకడు కాదు వందమంది కొడుకుల్ని కన్నా ఆ డబ్బు ఇవ్వదు. మా బామ్మ సంగతి నీకు తెలీదు తెలుసా!"

"నాకు తెలీదని తెలుసనికూడా తెలుసు

## పెద్దకథ
## "సుగుణ"
### రచయిత:
### జి. సి. రామకృష్ణ
పై వారంనుంచి వారపత్రికలో ప్రచురించబడుతుంది

సం॥

## కుమార సంభవమ్

తిండి. తప్పదండి. ఆకలేస్తోంది వంట చేసుకోవాలి చప్పున" అంది రాధ.

* * *

రాధమ్మకి బద్ధకం ఎక్కువైపోయిందని ఒకరోజు పొద్దున్నే గోపాలరావు ఉద్ఘాటించాడు. మీసాలరావూ సుబ్బలక్ష్మీ ఉండగా "నిజంగా అబ్బీ. ఆపూట అన్నం ఈపూటకి బ్రోటోవరు. కూర బ్రాటోవరు. పచ్చడీ పులుసూ బ్రాటోవరు. చప్పగా చల్లారినవి తినలేక చస్తున్నా" అని వివరించాడు.

"బ్రతుకే బ్రాటోవరు బ్రదరూ" అన్నాడు మీసాలరావు గంభీరంగా. "మా ఇంటిదీ అలాగే తయారైంది. దానికి కోపం వచ్చినా సరే. ఎదటే చెప్తున్నా. అయ్యో మొగుడు వెధవ తిరిగి తిరిగి వచ్చాడు. వేడి వేడి కాఫీ ఇద్దామని కూడా లేదురా. కూచుంటే లేవదు" అన్నాడు.

సుబ్బలక్ష్మి, రాధమ్మకూడా అమాంతం తిరగబడి గంయ్‌మనలేదు. పరస్పరం ఒక రకంగా చూసుకుని నవ్వుకుని తలలు వంచుకున్నారు. పురుషపుంగవు లిద్దరూ ఈ విషయం చూసీ చూడనట్లుగా ఊరుకున్నారు.

* * *

ఊరుకోలేదు. బోలెడు సిగ్గుపడుతూ ఇంటికి ఉత్తరాలు రాశారు. తక్షణం ఏదో ఒక బామ్మనో, అమ్మనో పంపడం మంచిదని సూచిస్తూ.

* * *

నెల్లాళ్ళ తరువాత గోపాలానికి రాధమ్మ గర్భవతి అన్న విషయం అధికారరీత్యా ధ్రువీకరించబడి ప్రకటించబడగానే ఏనుగంత బలం వచ్చేసింది. అప్పలవాళ్ళకి దీపావళి గడువు పెట్టేశాడు నిర్భయంగా. కావలిస్తే బామ్మని బయానాగా రెండొందలు అడగవచ్చుననికూడా అనుకున్నాడు. వెంటనే "పుత్రోత్సాహముతండ్రికి" అనే పద్యం చదివెయ్యబోయి ఇప్పుడు కాదు కాబోలు అనుకుని మానేశాడు.

* * *

గోపాలరావు పుట్టినతరువాత 26 వ దీపావళినాటికి కులదీపకుడు వెలిశాడు. బామ్మ సంతోషం అవధులు దాటిపోయింది. గుమ్మడిపండంతపాపాయిని చూసినగోపాలం మళ్ళా "పుత్రోత్సాహము తండ్రికి ... సుమతీ" అనే పద్యం చదివెయ్యబోయి, ఇంకా ఇప్పుడు అప్పుడేకాదులే అనుకుని మళ్ళీ మానేశాడు.

గోపాలంకొడుకు బాలసారెరోజున సుబ్బలక్ష్మి ఎర్ర తేలువంటి ఆడపిల్లను ప్రసవించింది. పందెం ఓడినా పరవాలేదులే అంది సుబ్బలక్ష్మి బామ్మ పాపనిచూసిన మీదట.

గోపాలకొడుక్కి శంకరం అని పేరు పెట్టించారు పెద్దలు. ఆరోజున అన్న ప్రకారం బామ్మ గోపాలానికి వెయ్యి రూపాయిల ముడుపు చెల్లించింది. తక్షణం గోపాలం "పుత్రోత్సాహము తండ్రికి" అనే పద్యం చదివేశాడు. ఆరాత్రి రాధమ్మకి ఆపద్యం నేర్పాడు. "రాధా నువ్వు నిజంగా నా పూర్వజన్మసుకృతఫలానివి. బ్రాటోవరు బాధవి కాదు. ఆ." అనేశాడు. రాధ నవ్వింది. "ఏంపాపం! మీబామ్మ ఇవాళ వెయ్యిరూపాయిలు ఇచ్చినందుకా?" అంది.

"కాదుమరీ! నువ్వెంత గొప్పదానివని! సుబ్బలక్ష్మి కన్నా ముందుగా కొడుకుని కన్నావు - నువ్వెంత గొప్పదానివనీ!" అన్నాడు గోపాలరావు.

* * *

"నువ్వెంత గొప్పదానివనీ!" అన్నాడు గోపాలరావు కాశీ వెళ్ళే రైల్లో బామ్మ పక్కని కూర్చుని.

గోపాలం బామ్మ పందెం గెలిచిన తరువాత సుబ్బలక్ష్మి బామ్మ సుబ్బమ్మగారు లక్షవత్తుల నోమునోచి ఫలం ధారపోసింది. ఇదంతా జరిగేసరికి గోపాలరావు కొడుకు రెండు దీపావళి పండుగలు చూశాడు. సుబ్బమ్మగారు పందెం ప్రకారం గోపాలం బామ్మ సూరమ్మగారిని కాశీప్రయాణం చేయించవలసిఉంది. సూరమ్మగారు బోలెడు ఔదార్యం ప్రదర్శించింది. "ఎందుకులే వదినా. లక్షవత్తుల నోముఫలం ఇచ్చావు అంతే చాలుకాని, కాశీ ప్రయాణానికి ఎవరి ఖర్చు వాళ్లు పెట్టుకుందాం. ఎటొచ్చీ మా గోపన్న మనకి తోడువస్తా కాబట్టి వాడి ఖర్చు చెరిసగం పెట్టుకుందాం" అంది.

సుబ్బమ్మగారు చాలా ఇదైపోయింది. "ఏవిటో వదినా డబ్బు శాశ్వతమా ఏమిటి. అయినా నువ్విప్పుడూ ఇంతే లెద్దు... నీమాట ఎందుకు కాదనాలి? అలా కానీయ్" అంది.

అంచేత, రాధమ్మనీ పిల్లాడినీ పుట్టింటి తోలేసి, గోపాలరావు బామ్మ లిద్దరినీ వెంటేసుకుని కాశీయాత్ర బయలుదేరాడు.

సుబ్బమ్మగారికి కాస్త కునుకుపట్టవచ్చి తన తాలూకు బామ్మని ఎడా పెడా పొగిడాడు గోపాలం. "నువ్వెంత గొప్పదానివి బామ్మా!" అన్నాడు చివర.

కాశీ, చేరినప్పటినుంచీ గోపాలం మనస్సు రాధమ్మవైపు పరుగులెత్త సాగింది. బామ్మల సరదాలకి అంతూ పొంతూ పడటంలేదు. రాత్రింబవళ్లు గోపాలానికి కులదీపకుడు కళ్ళముందు ఆడుతున్నాడు.

గోపాలం మనస్సు ఐహికవిషయాల పరుగులెడితే బామ్మల ఆశలు ఆముష్మిక చింతనతో పరమాత్ముడికోసం అర్రులు చాచాయి. ఇద్దరూకూడా కాశీతో తృప్తి పడక "ఉత్తరాదికి పదవోయ్" అన్నారు. మూడుమాసాలు గడిచిపోయాయి.

హఠాత్తుగా గోపాలబామ్మ జబ్బుపడింది. "గోపన్నా! ఇంతదూరం వచ్చాం కైలాసం దగ్గిరేట. మళ్ళా ఇంటికెళ్ళినా ఇక్కడికి రావాలని సాధువులు చెప్పారు. ఇట్నుంచి ఇటే వెళ్తా" అంటూ బెదిరించింది.

"మీకేం పిచ్చా యేమిటి వదినా. అలా మాట్లాడకండి, కుర్రాడు ఝడుసుకుంటాడు" అంది సుబ్బమ్మగారు గుక్కిళ్లు కుక్కుకుంటూ.

నాకు మాత్రం పిచ్చెక్కడం నిజం అనుకున్నాడు గోపాలం రాధనీ కొడుకునీ తలుచుకుని. సగం విచారంతోటీ, సగం ఆత్రంతోటీ, గడ్డాలూ మీసాలూ పెంచాడు గోపాలం, చేసేదేమీ లేక.

గోపాలం బామ్మ పనీపాటూ లేకుండా మంచానపడి శివుడు, కైలాసం, వినాయకుడూ, నందీ అంటోంది. తీసుకుపోదామంటే కదిలే స్థితిలో లేదు. గోపాలం ఇంటికి ఉత్తరం రాశాడు సంగతి వివరిస్తూ.

"ఉత్తరం సరిగ్గా అందుతుందో అందదో నేనే స్వయంగావెళ్ళి మీనాన్ననిపంపుతా. బెంగెట్టుకోకు బాబూ" అంది ఒకరోజు

పొద్దున్నే సుబ్బమ్మగారు. ఆవిడ మాటా ముల్లె సర్దేసుకుంది. "నన్నిలా వదిలేస్తారా బామ్మగారూ" అన్నాడు గోపాలం దీనుడై.

"ఎళ్చే. ఎందుకొదిలేస్తా! పిచ్చితండ్రీ! మీ నాన్నని ఎలిగరావుమీద పంపనూ!" అంది సుబ్బమ్మగారు – ఆంధ్రదేశపు తైర్థికుల తండా ఆసరా చూసుకుని.

"నన్నిలా వదిలేస్తావా బామ్మా" అన్నాడు గోపాలం మర్నాడు పొద్దున్న. బామ్మకి చాలా ఎక్కువైంది.

నాలుగురోజులకి భీమశంకరంగారు వచ్చేశారు ధుమధుమలాడుతూ.

ఆయన్ని చూడగానే సూరమ్మగారికి పోయిన ప్రాణం లేచి వచ్చింది. సుబ్బమ్మ అర్థంతరంగా వదలిపోయినందుకు కోపం తెచ్చుకుంది. ఆవిడని నలుగురిలోనూ పెట్టి దులిపెయ్యాలని తీర్మానించుకుని "పదరా నాన్నా ఇంటికి" అంది.

* * *

అంతా ఝూంమని కొంపచేరారు.

* * *

గోపాలం చెన్నపట్నం బయలుదేరుతూండగా బామ్మ చాటుకి పిలిచి రెండొందలరూపాయలు చేతిలో పెట్టి మునిమనవడికి బట్టలు కుట్టించమంది. జేబులో పెట్టుకుని "ఎందుకు బామ్మా ఒద్దు." అనేశాడు గోపాలం.

"ఏదో నాయనా. నీకొడుకు పుణ్యమా అని కాశీచూసి రాగల్చాను. ఈ పందేలూ పోట్లాటలూ లేకపోతే నా జన్మలో వెళ్లేదాన్నిరా? నీకొడుకే నాపాలిటి దేవుడు. వాడే నాపాపాలు నాశనంచేసిన కుమారస్వామి...కుమారస్వామి తెలుసుగా. తారకాసురుడిని..."

"తెమలవోయ్ చెవలాయీ మంతనాలు చాలించి" అని భీమశంకరంగారు గావుకేకపెట్టాడు వీధిలోంచి.

"వస్తా బామ్మా. నా కొడుకు నీ పాపాలు కడిగేసినట్టే, నా అప్పులూ, కడిగేశాడు. వస్తా" అన్నాడు గోపాలం.

* * *

పట్టపగ్గాలు లేనంత హుషారుగా చెన్నపట్నంలో తన ఇంటి గుమ్మం ముందు నిల్చుని తలుపు దబదబ కొట్టాడు గోపాలరావు. "రాధా రారా దాదా రాధా" అంటూ.

"వచ్చె వచ్చె" అని సన్నంగా దూరం నుండి తియ్యటి స్వరం వినిపించింది.

నాలుగు క్షణాలలో తలుపులు తెరుచుకున్నాయి. రాధమ్మ మీసాలూ గడ్డాలూ చూసి నిర్ఘాంతపోయింది.

"హామ్మో! ఆ మీసాలేమిటి - ఆగడ్డాలేమిటే - అంటూ తేరుకుని పకపక నవ్వసాగింది రాధ.

గోపాలానికి అరికాలు మంట నెత్తికెక్కింది.

"నాలుగు నెలలపాటు దేశాంతరాలు తిరిగి అష్టకష్టాలు పడి కొంపచేరితే ఆలుబిడ్డలిచ్చే స్వాగతం ఇదేనా! బావుంది ఎంతో బావుంది. ఆ. చాలా బావుంది. రాధా చాలా బావుంది. ఇదీ ఎన్తో బావుంది. ఆ...చాలా..."

రాధ కంగారుపడింది. "ఏవండోయ్. ఆగండి. ఆగండి...ఆగడం చేతకాదా ఏమిటి?...ఇదెక్కడ ఖర్మవమ్మా" అంది.

గోపాలం ఆగలేకపోయాడు. నిర్విరామంగా "బావుంది." పాట సాగించాడు. రాధ చెంగున ఓ అంగ ముందుకువేసి తన కరకమలాలతో గోపాలం వదనారవిందాన్ని సోకింది...గోపాలం చల్లబడ్డాడు...రెండు క్షణాల నిశ్శబ్దం. హఠాత్తుగా గోపాలం గావుకేకపెట్టి కిందకి చూశాడు. మూడున్నర అడుగుల క్రింద ఒక చిన్న మానవశాల్తీ ఉంది. దాని చేతిలో పొపుగరిటె ఉంది. ఆ గరిటెతో ఆ శాల్తీ తన మోకాటి చిప్ప విరిగేలా కొట్టిందని గోపాలం చటుక్కున గ్రహించేశాడు.

"ఎవడే ఈ వెధవ" అని గర్జించాడు.

"వాణ్నే అడగండి" అంది రాధ కొంచెం చిన్నబుచ్చుకుని.

"ఎవ్రడా నువ్వూ."

"శాడ్డీని."

"ఆ?"

"నేను శాడీని. నువ్వు బూచివి...వెదవా" అన్నాడు.

గోపాలం తుళ్లిపడ్డాడు "ఆ!" అన్నాడు "ఆ! ఆ!" అన్నాడు. అక్కడనించి ఆగకుండా "ఆ ఆ"లు ప్రారంభించాడు.

"ఇదెక్కడి గోలండి" అంటూ రాధ మళ్ళీ ముందడుగు వేసింది.

రెండు క్షణాలలో గోపాలం మోకాటిచిప్పకి మళ్ళీ దెబ్బతగిలింది. కెవ్వుమన్నాడు గోపాలం ఆ ఆ లు మానేసి.

"ఛీ. ఏవిటండీ ఆ గావుకేకలు? ఎవరన్నా వింటే ఖూనీలు జరుగుతున్నాయనుకుంటారు." అంది రాధ చిరాగ్గా.

"మాటా మంతీ మానేసి ఈ భాగోతం బావుంది" అంటూ విసుక్కుంది.


గోపాలం మోకాలు తడువుకుంటూ, పుత్రాణ్ణి తేరిచూశాడు. "హారినీ! నువ్వురా! శంకరంగాడివా! ఓరి! హోరి! అడుగేస్తే పడే వెధవాయవి ఇంతవాడవయ్యావురా. ఓరి! అరి!" అంటూ అమాంతం కొడుకుని గుర్తుపట్టేసి ఎత్తుకున్నాడు. రాధ దూరం ఆలోచించి శంకరంచేతిలోనిగరిటె లాగేసింది.

గడ్డాలూ మీసాలతో ఉన్న గోపాలరావు మొహాన్ని దగ్గరనుంచి చూడగానే

కేశవర్ధినీ. అకాల నెరలను ఆపుటకు
కాశ్మీర్ - కుసుమం
మీ ఇష్టమైన నూనెలలో నాన్యమైనది
యునైటెడ్ కర్ణసరీ, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.
నిరపాయకరమైన
నంజనగూడు పండ్లపొడి
ఇతర 54 ఔషధముల జాబితా ఉచితము

రాజామలకి తైలము
అతిజాగ్రత్తతో తయారైన యీ అభ్యంగన తైలం, మృదువైన ద్రవ్యములద్వారా పరిమళవంతముచేయబడినది. ఇది మెదడుకు చలువచేయుటేకాకుండా, చర్మమునకు మృదుత్వము యిచ్చును. చర్మమునందలి, తలలో చుండు యితర చర్మవ్యాధులు, పోగొట్టును. జ్ఞాపకశక్తి వృద్ధిచేయును. శరీరంలోని వేడి తగ్గించును. విద్యార్థులకు, ఆలోచనాపరులకు చాలా మంచిది. ఇతరులు స్నానానికి, తలకు వాడవచ్చును.
ఆయుర్వేదాచార్య ఎన్. మాధవ మేనన్, A.M.A.C.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107-108, బ్రాడ్వే
మద్రాసు-1
పో 4116

దీనితో
సమానమైనది
ఏదియును లేదు
బ్రూక్‌లాక్స్
ప్రపంచ మంతటా ఆదరణ పొందిన
చాకొలెట్ విరేచనకారి.




రుచికర మైనది.

పిల్లలకు పెద్దలకు

ఒకే రాత్రిలో
మలబద్ధకాన్ని

నకిలీలకు మోసపోకండి!

పోగొట్టుతుంది
వెస్టుమినిస్టర్ లేబరేటరీస్ లిమిటెడ్, లండన్
వారిచే బ్రూక్‌లాక్స తయారు చేయబడి
8 లేక 24 బిళ్ళలుగల
ఎర్ర డబ్బాలలో ఎల్లప్పుడు ప్యాకుచేయబడును.

| 2 బిళ్ళలు | ఖరీదు | 3 అణాలు |
|---|---|---|

వ్యాపార వివరములకు
ఓరియంటల్ మర్కెంటైల్ ఏజెన్సీ,
పోస్టుబాక్సు నెం. 10, మద్రాసు-1.




# కుమార సంభవమ్

శంకరం హడిలిపోయి బారుమన్నాడు. ఆవటా గోపాలంముఖాన రెండుమూడు దెబ్బలు కొట్టాడు. లాభం లేదనుకుని మీసాలు పట్టుకు లాగేశాడు.

గోపాలానికి ప్రాణం జల్లార్చుకపోయింది. అమాంతం కుర్రాణ్ణి కిందపడేశాడు. రాధమ్మ వెంటనే వాణ్ణి ఎత్తుకు సముదాయించసాగింది.

"ఉండండి వస్తా" అంటూ పెరట్లోకి వెళ్ళి కొడుకుని సుబ్బలక్ష్మికి ఒప్పగించి వచ్చింది. గోపాలం దిగాలుపడి కూర్చున్నాడు. పావుగంటసేపు రాధమ్మ లాలించాక మామూలు మనిషి అయ్యాడు.

"నిన్ను ముట్టుకున్నపుడల్లా వాడిలా కొడితే ఎలాగామరి?"

"కొత్తకదండీ. మిమ్మల్ని మర్చిపోయాడు. పైగా మీ గడ్డాలు మీసాలూ చూసి, బూచాడొచ్చి నన్నెత్తుకపోతున్నాడని భయపడ్డాడు." అంది రాధ.

"రక్షించావు." అన్నాడు గోపాలం.

"ఛా. ఏవిటండీ ఆమాటలు. అసహ్యంగా"

"వాడికి ఈ రౌడీ గివుడీ మాటలు ఎలా పట్టుబడ్డాయంట"

మా తమ్ముడి తరిఫీదు మూడొంతులూ, మీ మూర్తిగారి (మీసాలరావు) శిక్షణ ఒకవంతూనూ. అది సరే. మీరు మీసాలూ గడ్డాలూ తీయించెయ్యండి బాబూ. వాడి జడుపు సగం పోతుంది..." అంది రాధ.

* * *

మర్నాడే గోపాలం మీసాలూ గడ్డాలూ తీయించేశాడు. కొడుకుని మంచిచేసుకోడానికి నానా తిప్పలూ పడటం మొదలెట్టాడు. వాడు దారికి రాడు.

జీవీ మీసాలరావూ సుబ్బలక్ష్మీ పాపా రాజమండ్రీ వెళ్ళారు. ఆ రోజున ఆఫీసుకి బయలుదేరుతూ డ్రెస్ చేసుకున్నాడు గోపాలం. సాక్స్ తొడుక్కుంటూ కూర్చున్నవాడు కాస్తా హఠాత్తుగా లేచి, రాధ దగ్గరకు వెళ్లి చెవులు మెలేసి వెక్కిరించి మళ్ళా వచ్చి కుర్చీలో కూర్చోబోయాడు. దభేల్న కిందపడ్డాడు. రాధమ్మ పకాల్న నవ్వింది. కుర్చీ పక్కకు లాగేసిన సుపుత్రుడు నిర్లక్ష్యంగా చూస్తున్నాడు గోపాలం కేసి.

"రౌడీ! రాస్కెల్! వెధవా!" అన్నాడు గోపాలం, బలం అంతా ఉపయోగించి.

"నువ్వే రౌడీ బూచాడు వెధవ. రాస్కెల్." అంటూ శంకరం తుర్రున పరుగెత్తి రాధ చెంగుచాటుకి చేరాడు.

'ఛడవా.' అన్నాడు గోపాలం.

'ఏదవా' అన్నాడు శంకరం.

'ఛప్.'

'ఛప్'

"ఏవిటండీ మీరు మరీని వాడితో సమానంగా." అంది రాధ విసుగ్గా.

గోపాలం మండిపడ్డాడు. "ఎప్పుడూ ఆ వెధవని వెనకేసుకొస్తావేం. నేనేదో ద్రోహం చేసినట్లు...తప్పు నాదో వాడిదో తెలీటంలేక?"

రాధమ్మ విరగబడినవ్వింది. "బావుందండీ నా కిద్దరు పిల్లన్నమాట!" అంది.

రాధమాటలు గోపాలానికి ముల్లుల్లా గుచ్చుకున్నాయి. ఓమూల చట్టనొప్పి పెడుతోంది. ఉక్రోషం పట్టలేకపోయాడు. మతి స్థిరం తప్పింది. "నవ్వు నవ్వు...అలాగే నవ్వు... నేను నిన్ను ఏరికోరి వరించినందుకు మంచి శాస్తి చేశే. ఛీ..." అంటూ చరచర ఆఫీసుకి వెళ్లిపోయాడు. రాధ నివ్వెరబోయింది. కనీ వినీ ఎరగని ఈ ధోరణికి...

* * *

సాయంత్రం గోపాలం ఇంటికొచ్చేసరికి రాధ అలిగి అటు తిరిగి పడుకుంది. వంటింట్లో కెళ్ళాడు. మధ్యాహ్నం వంట అంతా అలాగే పడిఉంది. బూట్లు చప్పుడు చేశాడు. రాధ కదల్లేదు. పక్కనే పుత్రరాడూ పడుకున్నాడు. "ఏయ్!" అన్నాడు గోపాలం. రాధ పలకలేదు. "పకే మాట్లాడవు కుశే." అన్నాడు. రాధ మాట్లాడలేదు.

హాల్లో చాప వేసుకు పడుకున్నాడు గోపాలం. ఏడుగంటలయింది. శంకరం నిద్ర లేచాడు. అమ్మని పిలిచాడు. పలకలేదు. మెల్లిగా హాల్లోకి వచ్చాడు. వాడికి భయం పుట్టింది. గోపాలం దగ్గరగా వెళ్ళి ఎదుట నిలుచున్నాడు, బిక్క మొహంతో. గోపాలం ఒకక్షణం లేచి చూచాడు. సంశయిస్తూనే మెల్లిగా చేతులు చాచాడు. శంకరం దగ్గరకు చేరాడు. అక్కున చేర్చుకుని ముద్దు పెట్టుకున్నాడు గోపాలం. ఒక్కసారి ఆనందం పెల్లుబికింది.

"ఆకలేత్తోంది" అన్నాడు శంకరం.

లోపలికి తీసుకెళ్లి అన్నం తినిపించాడు. భుజంమీద వేసుకుని జోకొట్టాడు.

ఇద్దరూ హాల్లోనే నిద్రపోయారు.

తెల్లవారింది. రాధ కాఫీచేసి అక్కడ పెట్టి, వెళ్ళి పడుకుంది. మాటా మంతీ లేదు. గోపాలం ఆఫీసుకి సెలవ పెట్టాడు. దీపావళి మూడురోజులుంది.

'చాలా భయంకరంగా ఉంటుంది. ఈసారి దీపావళి' అనుకున్నాడు. పుత్రాణ్ణి బజారుకు తీసుకుపోయి ఇడ్లెన్లు పెట్టించాడు. టపాకాయలు గంపెడు కొనేశాడు. అనుకోకుండా పుత్రరాడికి తనదగ్గిర చనువైనందుకు ఎంతో సంతోషించాడు. రాధమ్మతో పోట్లాడినందుకు అంతా విచారించాడు.

తనెంత తొందరపడ్డా, సముదాయించే రాధమ్మకి ఈసారి ఇంత కోపం వచ్చింది. రాధకి కోపం రాదు. వస్తే తగ్గడం దుర్ఘటం అని ఇదివరలో రెండుసార్లు అనుభవంవల్ల తెలుసుకున్నాడు...

మధ్యాహ్నం ఉత్తరం వచ్చింది. ఇంటి పగ్గరనుంచి. "సుభ్రా, చి॥ సౌ॥ రాధమ్మా, చి॥ శంకరం రేపే బయలుదేరి రావలెను - బామ్మ చూడాలని ఆరాటపడుతున్నది కాబట్టి, నీ అత్తవారు పిలిచినా ఈ సంగతి చెప్పి ఇక్కడికే రావలెను" అని భీమశంకరంగారు వ్రాశారు.

ఉత్తరాన్ని శంకరం చేతికిచ్చి రాధ గదిలోకి పంపాడు గోపాలం. తను వంటింట్లో కెళ్ళి కాఫీ కుంపటి రాజేశాడు. పదినిముషాల తరువాత రాధమ్మవచ్చి గుమ్మంమీద నిల్చుంది. చేతిలోని చిన్న సంచిలోనుంచి చీరలు తొంగిచూశాయి. గోపాలం లేచి నుంచున్నాడు మసిబారిన చేతులు పంట్లాంకి రుద్దుకుంటూ.

రాధ చూపులు నేలకి వాల్చింది. "మీరు వెళ్ళండి కావలిస్తే నేనూ పిల్లాడూ మా ఇంటికి వెళ్తాం" అంది.

"ఐతే నాతో ఎందుకు చెప్పడం" అన్నాడు గోపాలం గోడని చూస్తూ.

"ఉత్తరం పుత్రరాడు తెచ్చి ఇచ్చాడని మాకూ అభిమానం ఉంది" అంది రాధ వెనక్కి తిరగబోతూ.

గోడలు దద్దరిల్లి కప్పు ఎగిరిపోయేటంత శబ్దమైంది.

రాధ బావురుమంది. శంకరం కెవ్వుమన్నాడు. గోపాలం ఉలిక్కిపడ్డాడు. అటు రాధ ఇటు శంకరం ఒక్కసారిగా గోపాలాన్ని పెనవేసుకున్నారు. రెండు క్షణాల పాటు ముగ్గురూ రాతిబొమ్మలకిమల్లే ఉండిపోయారు.

గోపాలం మెల్లిగా కళ్లు తెరచి చుట్టూ చూశాడు. పడిపోయిన కుంపటీ, దూరాన పడిఉన్న కాఫీ గిన్నీ ఆటంబాంబు చెత్తా చాలా కథ చెప్పాయి గోపాలానికి.

రాధ కళ్లలోకి సూటిగా చూశాడు గోపాలం.

"ఏయ్ పిల్లా, నన్నెందుకు ముటుకున్నావ్?" అన్నాడు నవ్వుతూ.

"వాణ్ణే అడగండి."

"ఎవణ్ణి?"

"ఇంకెవరు? మీ సుపుత్రుణ్ణి."

* * *

అనగనగా ఒక రాధమ్మ.

అంతకుముందు దొక గోపాలం.

ఆతరవాతో పాపాయి.

★

పగులగొట్టుచున్న తలనొప్పియా?



సారిడన్‌ను పుచ్చుకోండి.

ఇప్పుడు క్రొత్త హైజీనిక్ ఫాయిల్ ప్యాకింగునందు — బిళ్ల 2 అణాల వంతున విక్రయించబడును. బాధతగ్గించును - సడలించును - ఉత్తేజపరచును.

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది. విరాళచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0.
మదనమంజరి ఫార్మసీ
184, చైనాబజారు రోడ్డు, మద్రాసు-1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్
రాజమండ్రి-ఈశ్వరరావ్ & కో. మెయిన్ రోడ్
నెల్లూరు:- అర్బన్ ఫార్మసీ-ట్రంకురోడ్.
ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లుకావాలి

అబలసుధ
స్త్రీ కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, బుతుబద్ధము, బుతుశూలం, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ, కాళ్ల లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.
సీసా రు. 3/- వి. పి. రు. 1/-
ఇండియన్ మెడికల్ హౌస్
లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2.)